పత్రికాప్రకటన                                                    కాకినాడ, సెప్టెంబరు 26, 2018.

## కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ పనులకు రూ.9 కోట్లు
## ఆసుపత్రిలో మురుగు శుద్ధీకరణ ప్లాంటు
## ప్రత్యేక అధికారుల సమావేశంలో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగుదలలో భాగంగా సివిల్ పనులకు రూ. 9కోట్ల ఖర్చు చేయనున్నట్లు జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. బుధవారం నాడు కాకినాడ కలక్టరేటులో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వార్డుల ప్రత్యేక అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలక్టరు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం వివిధ పనులు వెంటనే చేపట్టాలని కలక్టరు సూచించారు. సివిల్ వర్కులతోపాటు మెడికల్ ఎక్యూప్‌మెంట్ కోసం మరో 3కోట్ల వరకు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆసుపత్రిలో మురుగు నీరు శుద్ధీకరణ ప్లాంటును 9 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం మరియు 3.8కోట్లతో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటును కూడా పరిశీలించాలని కలక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వార్డులలో అవసరమైన పనులకోసం ప్రత్యేక అధికారులు ప్రతిపాధించిన అంచనాలను కలక్టర్ సమీక్షించి సవరించిన అంచనాలతో నివేదికలను రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిపాదించిన పనులన్ని వచ్చే డిశంబరు నాటికి పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రిలోని మహిళ శిశు విభాగాన్ని ఇఎన్‌టి వార్డులోకి పూర్తిస్థాయి తరలించాలని కలక్టరు సూచించారు. ఈ విభాగంలో కొత్త ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయాలని కూడా కలక్టర్ సూచించారు. ఆపరేషన్ ధియేటర్లు ఐసియులకు ఎలక్ట్రికల్ వైర్లను సక్రమంగా వుండేలా చర్యలు చేపాట్టాలని అన్ని విభాగాల్లో పరిశుభ్రతతో పాటు తగినంత లైటింగ్ కూడా వుండాలని కలక్టర్ సూచించారు. పరిపాలన మరియు ఓ.పి బ్లాకులకు వచ్చే పెషెంట్స్‌కు మార్గదర్శకంగా అవసరమైన సమాచారాన్ని బోర్డులలో పొందుపర్చాలని అన్నారు. ఆసుపత్రిలోని మెడికల్ వార్డులో పనిచేయని లిఫ్టును మరమత్తులు చేయడంగాని లేదా ప్రత్యాన్మయంగా ర్యాంపు ఏర్పాటును అద్యాయనం చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, ప్లంబింగ్ మరియు టాయిలెట్స్ పనులను వెంటనే చేపట్టాలని కలక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, ఆసుపత్రి సూపరిడెంట్ డా.ఎం.రాఘువేంద్రరావు, కాకినాడ కమీషనర్ కె.రమేష్, డ్వామా పిడి జి.రాజకుమారి, సిఇఓ జిల్లా పరిషత్ విద్యాసాగర్ డిపిఓ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.